# నవ్వుల పారిజాతము

- కోవెల సుప్రసన్నాచార్య

పదిపదునైదు వర్షములు పాటిలు తీయని సాహచర్యమం
దదుకులు, త్రెంపు లేవొకననైనను, వీడని హార్దబంధమై
కుదురులు నొక్కటై, బ్రతుకు కోవెల నేనొకగంటనై పదిం
బదిగ సమర్చసేతు ఋతుపద్ధతు లిట్టటు సంచలించినన్

తొంబది పాళ్లు నాకుందగ్గరయ్యును
పారివారిక దురాపదలవలన
తనలోని తన తనమ్మున 'న హంకృతి' మోహ
మిరుల క్రొందెరల క్రమ్మింపు వలన
హంసమందున కాక మన్నట్టి యధ్యాస
పొడమి మిధ్యాతర్కబుద్ధి వలన
చిగురువెన్నెలలో పొగరుధూమచ్ఛటల్
కమురువాసనల సంగతులవలన
ఒక్క క్షణమెడమై రసచిక్కణాప
ఘనము సన్నిపాత జ్వర గ్రస్తమట్లు
సంకుచితమైన ఈ రాత్రి, చదలు నేన
యగుచు నిను గ్రమ్మిరక్షింతు నవసరమున



నిబ్బర మింత తెచ్చికొని నీరజచారుదృగంశువల్లరీ!
మబ్బులు క్రమ్ముకొన్నహము మాదిరి ప్రేమములోనదాచి, త
బ్బిబ్బయినట్టిచిత్తమున - ప్రీతి, అసంగత కూడియుండగా
నిబ్బలితంపుపేక్ష వెలయించితి వెచ్చని యూర్పు సాగుటై

ఏలికవైతి విందనుక ఈరససంగత కావ్యమూర్తికిన్
ఏలికవైతి విందనుక నీ పులకాత్తరహః ప్రసక్తికిన్
ఏలినదింత యేలనిది యింత యటంచు వచింపలేను నా
పాలిటి నంజదీపమ! అపాంగ విలాసజయిష్ణు తాపసీ
సొగసులపల్లకీ, తడుముచున్ చనుదెంచితి చిత్తగోపితం
ధ గుహల చేదుదారుల నదమ్యరహోమధుకీల లేర్పడన్
పిగిలిన ఈ జనుస్సున తపించిన వేళలు మేలుకొన్నవో



Telugu Jyothi Special Issue April 08

సగము వసంతమై విరిసి సాము సకర్దమవార్షు కాభ్రమై

అలుగుటయే యెరుంగని వియన్మృదు కోమలమందహాస వా
గ్విలసన, మాఘమాసమున విచ్చియు విచ్చని కుందమాలవై
అలరెదు, నేత్రకోణముల నాప్త నవారుణరేఖలొప్ప, నం
దెలు కరకంకణంబులు నదింవవు ముగ్ధము మౌన దీక్షలో

భర్తలు గొల్ల లీశ్వరుని గాఢ మహస్సు నెరుంగలేరు, ప్రే
మార్తలు వీరు దేహముల కావలి ప్రేముడికై తపింతురున్
ఆర్తవ జీవనంబున ననార్తవ పుష్పము తాచునిల్వగా
నేర్తురు వేణుగాన విపణీకృత నిత్యవినూత్న భావనన్

కోరికలల్లుకొన్న, నెలకూన శిరస్సున తాల్చియున్న మం
జీరమనోజ్ఞనాద వివశీకృతి కూర్చిన తల్లి, చూచు బం
గారపు రోచు తీయెడల కట్టిన ప్రీతిమయ ప్రపంచ మిం
పారునొ నీకు నాకు నెలవై, కొలువై, తలపై, కలాపమై

ఈ విడియున్కి పేరునకె, ఏ యొకలిప్తయునీతలంపెశం
పావృతి కాంచనయ్యెడు, తదల్పనిమేషములల్లుకొందు ప
ద్యావళిగాగ, దివ్యమురహః ప్రియభావము మూర్తి కట్టగా
నావలె నీవు చిక్కబడినావొ మనస్సున చంద్రరేఖవై

బాల శశిప్రభాకలిత పల్చని చెందొవవోని కన్నులున్
లాలిత ప్రాగ్దిశారుణ కలావము రెండగు నోష్ఠయుగ్మమున్
హేలగ పూలజల్లు కురియించిన నవ్వుల పారిజాతమై
శ్రీలోలయించి నామొగము చేసితి తావుల పుక్కిలింతగా

ఆలాపమ్ముల షట్పదుల్ స్వరవిశుద్ధాస్థాని వీణాధ్వనుల్
లీలాహుంకృతి హంసముల్ ఎడదసంలీనస్థితిన్ పొందగా
నాలో దాగియులోన, బాహ్యముగ మంద్రాకాశమై పొల్చినన్
పాలింపంజనుదెంచినావు జని యాప్తస్వాదు మంత్రంబవై

శప్తవై వేరులోకాన సాగిపోయి
అవతరించి సముద్ర గర్భానదాగి
వీడక హృదబ్జకర్ణిక వెలసి, విడియు
విడకయుందువు, శ్రీదేవి వేరురూప!



Telugu Jyothi Special Issue April 08